ప్రజాశక్తి
బుధవారం 04 సెప్టెంబర్ 2024
5
కర్నూలు




పంటలు వర్షార్పణం

- నీటి పాలైన పంటలు - తడిసి ముద్దయిన వేరుశనగ - నష్టాలు మూటగట్టుకున్న రైతులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఎడతెరపి లేకుండా రెండు రోజుల పాటు కురిసిన వాన రైతులను ముంచేసింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పలు పంటలు నీటి పాలయ్యాయి. కోతకు వచ్చిన వేరుశనగ తడిసి ముద్దయింది. దీంతో రైతులు నష్టాలను మూటగట్టుకున్నారు..


గోనెగండ్ల మండలంలో కుళ్లిపోయిన వేరుశనగ పంట

ఆరుగాలం కష్టించి పంటలను సాగు చేసిన రైతులను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలు ముంచేశాయి. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 24 మండలాల్లో పంటలు నీట మునిగాయి. 34,920 ఎకరాల్లో పంటలు నష్టపోయాయి. కర్నూలు జిల్లాలో 10 మండలాల్లోని 72 గ్రామాల్లో పంటలు నీట మునిగాయి. 13,085 ఎకరాల్లో పంటల్లో నీరు నిలిచాయి. 6352.5 ఎకరాల్లో మాత్రమే పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. 1627.5 ఎకరాల్లో వరి, 7,285 ఎకరాల్లో పత్తి, 632.5 ఎకరాల్లో మొక్కజొన్న, 3,257.5 ఎకరాల్లో కంది, 50 ఎకరాల్లో ఆముదం, 195 ఎకరాల్లో సజ్జ, 45 ఎకరాల్లో కొర్ర, 2 ఎకరాల్లో మినుము, 12.5 ఎకరాల్లో ప్రొద్దుతిరుగుడు పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఎమ్మిగనూరు డివిజన్‌లో 9,325 ఎకరాల్లో వేరుశనగ పంటను సాగు చేశారు. గోనేగండ్ల మండలంలో 5950 ఎకరాల్లో, ఎమ్మిగనూరు మండలంలో 3,125 ఎకరాల్లో, నందవరం మండలంలో 147.5 ఎకరాల్లో, మంత్రాలయం మండలంలో 102.5 ఎకరాల్లో వేరుశనగను సాగు చేశారు. 30 శాతం పంట చేతికందే దశలో చేలలో తడిసి ముద్దయింది. 20 శాతం మంది రైతులు కోత కోసి కల్లాల్లో వేయగా ఆ పంట కూడా వర్షానికి తడిసి పాడయింది. ఇటీవల కురిసిన వర్షాల వల్ల నంద్యాల జిల్లాలో 28,567.5 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. 14 మండలాల్లోని 112 గ్రామాల్లో 12,708 మంది రైతుల పంటలు నీట మునకకు గురైనట్లు జిల్లా వ్యవసాయ అధికార వర్గాలు వెల్లడించాయి. అధికారుల సమాచారం మేరకు జిల్లాలో ఎక్కువగా మొక్క జొన్న, కంది అధికంగా నీట మునిగి పంట దెబ్బతింది. సోమవారం నాటికి 28,567.5 ఎకరాల్లో పంట నీటి మునకకు గురైంది. అందులో పత్తి 242.5 ఎకరాలు, కంది 1007.5 ఎకరాలు, మొక్కజొన్న 24,602.5 ఎకరాలు, మినుము 960 ఎకరాలు, కొర్ర 262.5 ఎకరాలు, సోయాబిన్ 310 ఎకరాలు, ఆముదం 32.5 ఎకరాలు, పొగాకు 202.5 ఎకరాలు, వరి 9,475 ఎకరాల్లో దెబ్బతిన్నాయి. ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకూ పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు నీటి పాలవడంతో నష్టాలను మూటగట్టుకున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వం నుంచి తమకు సరైన నష్టపరిహారం అందిలా చూసి న్యాయం చేయాలని కోరుతున్నారు.

పెట్టుబడి వర్షం పాలైంది



నేను ఒకటిన్నర ఎకరాలో వేరుశనగను సాగు చేశాను. ఎకరాకు రూ.50వేల చొప్పున మొత్తం రూ.75 వేలు పెట్టుబడి పెట్టాను. కాయలు కాసిన వేరుశనగ పంటను పీకి పొలాల్లో వేయగా వర్షాలకు కాయలు తడిసి కుళ్లిపోయి బూజు పట్టాయి. పెట్టిన పెట్టుబడి మొత్తం వర్షం పాలైంది. ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలి.

- కె.వీరన్న, గోనెగండ్ల

నివేదికలు పంపాం

ఇటీవల కురిసిన వర్షాల వల్ల నష్టపోయిన పంటల వివరాలను నమోదు చేశాము. నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపాం. ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకుంటాం.

- వరలక్ష్మి, వ్యవసాయ శాఖ జెడి.

ప్రభుత్వం ఆదుకోవాలి



ఇటీవల కురిసిన వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం ఎకరాకు కనీసం రూ.10వేలు నష్ట పరిహారం ఇవ్వాలి. ఎకరాకు లక్ష వరకూ పెట్టుబడి పెట్టిన ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోయారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాలి. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు ఇస్తామన్న బోనస్ ఇవ్వలేదు. కొన్ని పంటలకు మినహాయిస్తే అన్ని పంటలూ దెబ్బతిన్నాయి. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి.

- జి.రామకృష్ణ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.

అన్నదాత సుఖీభవ అందేనా..?

- రైతుకు ఇవ్వని భరోసా..
- ఖరీఫ్ సాగు ముగుస్తున్నా అందని పెట్టుబడి సాయం
- వడ్డీ వ్యాపారుల చుట్టూ రైతుల ప్రదక్షిణలు
- కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక 8 మంది రైతులు బలన్మరణం
- రైతాంగంలో తీవ్ర ఆందోళన

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్



వ్యవసాయం దేశానికి వెన్నెముకలాంటిది. అలాంటి వెన్నెముకను విరుస్తున్నారా ? వ్యవసాయ రంగాన్ని మరింత కుదేలు చేస్తున్నారా ? ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయా? అనే అనుమానాలు వస్తున్నాయి. వ్యవసాయాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తూ నేటికి పంటలను నమ్ముకుని బతుకుతున్న సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు పెట్టుబడి సహాయం అందించాల్సిన ప్రభుత్వం నేటికి ఎలాంటి చర్యలు లేకపోవడం సంబంధిత అధికారులు నోరుమెదపకపోవడంతో జిల్లా రైతుల్లో తీవ్ర నిరాశ నెలకొంది.

అందని అన్నదాత సుఖీభవ సహాయం

జిల్లాలో రైతు భరోసా ద్వారా గతేడాది లబ్ధి పొందిన మొత్తం రైతులు 2,94,598 మంది, ఇందులో కౌలు రైతులు 7245 మంది ఉన్నారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా ద్వారా రూ.224.79 కోట్లు పొందారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రైతుకు పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ ద్వారా ఏడాదికి రూ.20వేలు అందిస్తామని మేనిఫెస్టోలో పెట్టారు. ఖరీఫ్ సాగు ముగుస్తున్నా నేటికి ఎలాంటి సహాయం ఊసే లేకపోవడం వల్ల రైతుల్లో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గతంలో ఏడాదికి రూ.13500 దాకా రైతు భరోసా ఇవ్వడం వల్ల రైతులకు పెట్టుబడికి సర్ధికంగా సహాయం అందడం వల్ల కొంత ఉపశమనం కలిగేదని, ప్రస్తుత ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 20 వేలు ఇస్తామని రైతాంగం విషయంలో ఎలాంటీ సహకారాన్ని ఇవ్వడం లేదు. ఖరీఫ్ సాగు ప్రధాన పంటలుగా ఉందని ఇప్పుడే సహాయం అందకపోతే రైతులు మరింత అప్పుల బాధలతో విలవిలాడుతారని ఇప్పటికైనా ప్రభుత్వం సహకారాన్ని ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

వడ్డీ వ్యాపారుల చుట్టూ రైతులు

జిల్లాలో ఉండే చాలా మంది చిన్న, సన్న చిన్నకారు రైతులు పెట్టుబడిగా కనీసం కొంత మేర అయిన సహాయం అందడం వల్ల ఖరీఫ్ సాగు ముందుకు నెట్టేవాళ్ళు. ఈ ఏడాది ఎలాంటి సహాయం అందకపోవడం వల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చాలా మంది రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. వడ్డీ ఎక్కువైనా సరే పంటలు సాగు చేయాలని తప్పని పరిస్థితుల్లో రైతులు పొలాల పట్టాలు తనఖా పెట్టి వడ్డీకి డబ్బులు తెచ్చుకుని సాగు చేస్తున్నారు. వడ్డీ వ్యాపారులు ఇదే అదునుగా భావించి వడ్డీ రేట్లు పెంచి పంట పొలాలను పూచికత్తుగా పెట్టుకుని అప్పులు ఇస్తున్నారు. ఈ ఏడాది అధిక వర్షాలతో దాదాపు 6352.5 ఎకరాలతో పంట నష్టం జరిగింది. అధిక వర్షాల వల్ల పంటలు తెగుళ్ళు బారిన పడ్డాయి. జూలై మాసంలో లోటు వర్షపాతం వల్ల సాగు జరగలేదు. ఇలా అనేక కష్టాలతో ఖరీఫ్‌ను సాగిస్తున్న అన్నదాతలకు కనీస సహకారంగా ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 8 మంది రైతులు బలన్మరణం

నూతనంగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎనిమిది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్టు అధికారులు నివేదిస్తున్నారు. గుర్తించని నమోదుచేయని మరణాలు ఎన్ని ఉన్నాయో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బలన్మరణం చేసుకున్న రైతులకు గత ప్రభుత్వంలో దాదాపు రూ.7 లక్షల దాకా ప్రభుత్వం అందించేది. ప్రస్తుత ప్రభుత్వంలో బలన్మరణం చేసుకున్న రైతుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. అలాంటి ఒక పథకం లేకపోవడం గమనార్హం. వ్యవసాయ అధికారులకు మరణించిన రైతులకు ఎలాంటి నష్టాన్ని ఇవ్వాలి ఎక్కడ నమోదుచేయాలని తర్జనభర్జనలు పడుతున్నారు. గత ప్రభుత్వంలో మరణించిన దాదాపు 19 మంది రైతుల దాకా నేటికి నష్టపరిహారం అందలేదు. వాటికి సంబంధించిన వివరాలు ఉన్నతాధికారులకు పంపినా నేటికి వాటి జాడ లేకుండా ఉంది. బలన్మరణం చేసుకున్న రైతులను అదుకునేలా ఆర్థిక భరోసాను, నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

సన్న, చిన్నకారు రైతులకు ప్రయోజనం

- రైతు వెంకట సుబ్బారెడ్డి, పాలకొల్లు గ్రామం



రైతులకు ఇచ్చే ఆర్థిక సహాయం వ్యవసాయ పెట్టుబడులకు ప్రయోజనంగా ఉండేది. రూ.20 వేలు అన్న దాత సుఖీభవ పథకం ద్వారా ఇస్తామన్నారు. నేటికి వాటి ఊసే లేదు. సూపర్ సిక్స్ అన్నారు. ఎప్పుడు అమలు చేస్తారో తెలీదు. కొన్ని పథకాలు పక్కన పెట్టి కానీ రైతులను ఆదుకోవాలి. ఇప్పటికే అధిక వర్షాలతో నష్టపోతున్నాం. రైతులు ఇబ్బందుల్లో ఉన్నాం.

ఖరీఫ్‌కు ఇవ్వలేదు.. ఇప్పటికే అప్పులు చేశాం

- రైతు వెంకటేశ్వర్లు, సి.బెళగల్ మండలం



ఖరీఫ్ సాగుకు భరోసా ఇచ్చింటే బాగుండు. నేటికి ఎలాంటి సహాయం అందించలేదు. ఇప్పటికే అప్పులు చేసి సాగు చేసుకున్నాం. ఖరీఫ్ సాగు కూడా పూర్తవుతుంది. త్వరగా రాష్ట్రప్రభుత్వం రైతులకు ఆర్థిక సహాయాన్ని ఇవ్వాలి.

నాణ్యతతో మధ్యాహ్న భోజనం

- కలెక్టర్ పి.రంజిత్ బాష

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత నాణ్యతతో అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి.రంజిత్ బాష పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో మధ్యాహ్న బడి భోజనం మెనూ రూపకల్పనపై డిప్యూటీ డిఇఒలు, మండల విద్యాశాఖాధికారులు,స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీమెంబర్లు, హెడ్‌మాస్టర్‌లు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ వర్క్‌షాప్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్థానికఅలవాట్లు, సంప్రదాయాలు తదితర అన్ని అంశాలు పరిగణలోకి తీసుకుని జిల్లాకు ప్రత్యేకంగా మెనూ రూపొందించడం కోసం ఈ వర్క్ షాప్‌ను నిర్వహిస్తుమన్నారు. ఈ సందర్భంగా మెనూలో ఏమేమి మార్పులు చేయాలన్న అంశంపై విద్యాశాఖ అధికారులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుల సలహాలు, అభిప్రాయాలను తీసుకున్నామన్నారు. ప్రోటీన్‌తో కూడిన సమతుల ఆహారం ఉండేలా డేవైజ్ మెనూచార్టును రూపొందించాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. ఈ మెనూ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. వర్క్ షాప్ లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ భాస్కర్‌రాజు, మండల విద్యాశాఖ అధికారులు, హెడ్‌మాస్టర్లు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజన పథకం అమలు వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాష

వరద సహాయక చర్యలకు 12 బృందాల

విజయవాడ పరిసర ప్రాంతాల్లో వరదల ప్రభావంతో నెలకొన్న పరిస్థితుల రీత్యా సహాయక చర్యల్లో పాల్గొనేందుకు జిల్లా నుండి 12 బృందాలను పంపినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సహాయక బృందాలను పంపుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఒక్కో బృందంలో 8 మంది సభ్యులు ఉంటారని, ఈ బృందంలో ఎలక్ట్రీషియన్, ప్లంబర్‌తో పాటు పారిశుధ్య కార్మికులు ఉంటారన్నారు. కోడుమూరు నుంచి రెండు బృందాలు, గొందిపర్ల నుంచి ఒక బృందం ఉన్నాయన్నారు. పత్తికొండ డివిజన్ నుంచి ఆలూరు, మద్దికెర నుంచి ఒక్కో బృందం, పత్తికొండ నుంచి రెండు బృందాలు బయలుదేరాయన్నారు. ఆదోని డివిజన్ నుంచి ఆదోని, కోసిగి, గోనెగండ్ల, మంత్రాలయం, హోళగుంద నుంచి ఒక్కో బృందం ఉన్నాయని పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహార మహోత్సవాలు

ప్రజాశక్తి- వెల్దుర్తి

వెల్దుర్తి రెండో సచివాలయం పరిధిలో3,4,5,11 అంగన్వాడి సెంటర్‌లో సిడిపిఒల ఆధ్వర్యంలో పౌష్టిక ఆహార మహోత్సవాలకు బాలింతలు, గర్భవతులు, చిన్నపిల్లలతో సహా తల్లులు పాల్గొన్నారు. పౌష్టిక ఆహారం సమతుల్యంగా తీసుకోవడం వలన శిశువు ఆరోగ్యకరంగా, శక్తివంతంగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టిందన్నారు. బాలింతలు పోషకాహారం సమతుల్యంగా తీసుకోవడం వలన శిశువు అనారోగ్యంపాలు కాకుండా చూసుకోవచ్చని తల్లులు గర్భవతి నుంచి పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన బాలింత, శిశువు మరణాలు అరికట్టొచ్చని సూపర్‌వైజర్ సునీత గర్భవతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఈదమ్మ, సరస్వతి, మాబున్నీ, రామలక్ష్మమ్మ, మహిళా సంరక్ష పార్వతి అంగన్వాడి హెల్పర్స్, జ్యోతి, మహేశ్వరి పాల్గొన్నారు.

స్వామిదాస్ మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి- కర్నూలుకార్పొరేషన్



సిపిఎం కార్యకర్త కెడిసిఎంఎస్ హమాలీ యూనియన్ మేస్త్రి స్వామి దాసు మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. మంగళవారం స్వామి దాసు మృతి చెందాడు. మతి చెందిన విషయం తెలిసిన వెంటనే సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారాయణ, సిపిఎం నగర కార్యదర్శి రాజశేఖర్, నగర నాయకులు షరీఫ్, సిఐటియు సీనియర్ నాయకులు రాజగోపాల్, మంటి బజార్ హమాలీ యూనియన్ సెక్రటరీ నాగుపాములు, తాండ్రపాడు సర్పంచి బాలపీర, పంచలింగాల మాజీ సర్పంచి వెంకటేశ్వర్లు స్వామిదాసు మృతికి సంతాపం తెలిపారు. వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ పేపరుమిల్లు ఉద్యమం నుండి ఉన్న వ్యక్తి స్వామిదాస్ అని, పేపర్ మిల్లులోడింగ్ హమాలీగా పనిచేశాడని, పేపర్‌మిల్ బంద్ అయిన తర్వాత కర్నూలు నగరంలోని పాత బస్టాండ్‌లో హమాలి యూనియన్ కార్మికుడిగా, మేస్త్రిగా చాలా కాలం పని చేశాడని తెలిపారు. గ్రామంలో మొదట నుండి చివరి అన్ని సందర్భాల్లో పార్టీ వెంట ఉన్నాడని తెలిపారు. వారి కుటుంబానికి ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

నీటమునిగి ఆరేళ్ల బాలుడు మృతి

ప్రజాశక్తి-సి బెళగల్



సి బెళగల్ మండలం ముక్కలగట్టులో ఇష్టారాజ్యాంగా జెసిబి దారులు తవ్విన అక్రమ గుంతలలో పడి ఆరేళ్ళ బాలుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకొంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం... చాకలి రాముడు, సంజమ్మలకు ముగ్గురు కూతుళ్లు ఒక కుమారుడు లింగన్న (6) పెద్ద నాన్న వెంట గొర్రెలు కాసేందుకని వెళ్ళాడు. మోడల్ స్కూలు సమీపంలో ముక్కల గట్టులో గొర్రెలమందను ముందుకు తరలించుకొనివెళ్లారు. కాసేపటికి బాలుడు కనిపించకుండా పోవడంతో ఆందోళన చెందుతుండగా నీటి గుంతలో శవమై కనిపించాడు. దీంతో ఒకే ఒక్క రోజు తోడుగా ఉంటాడని వెంట తెచ్చుకొంటే,, ఒక్కగానొక్క కొడుకు అకాల మరణం చెందడం కుటుంబాన్ని కలచివేసింది. దీంతో కుటుంబీకులు, చూపరులు, బంధువులు కన్నీరు మున్నీరు అయ్యారు.

ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

జె.మోహన్ సిపిఎం నాయకులు

ఏళ్లుగా ఎర్రమట్టి అక్రమ త్రవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఇక్కడే ఇష్టారాజ్యంగా తరలించుకొని వెళ్ళిపోగా ఎక్కడ పడితే అక్కడ గుంతలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. పలు సందర్భాల్లో మూగ జీవాలు కింద పడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు, ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలున్నాయి. అధికారులు, నాయకులు జెసిబి దారులకు, బడా బాబులకు అండగా ఉన్నందువలనే ఇలాంటివి జరుగుతున్నాయని, ప్రభుత్వమే ఆ కుటుంబాన్ని అన్నీ విధాలుగా ఆదుకోవాలి.

కంటి జబ్బులను ప్రాథమిక దశలో గుర్తించాలి

ఉచిత కంటి అద్దాల పంపిణీలో డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రతి ఒక్కరూ కంటి సమస్యలను ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స పొందితే కంటి చూపు కోల్పోవడం (అంధత్వం) వంటి తీవ్ర సమస్యలకు గురి కాకుండా ఉండవచ్చని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్‌శంకర్ శర్మ అన్నారు. కర్నూలు రోజా వీధిలో సీనియర్‌వీడియో జర్నలిస్ట్ రామస్వామి ఆధ్వర్యంలో సుశీల నేత్రాలయ అధినేత డాక్టర్ సుధాకర్ రావు సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించి కంటి అద్దాల పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ శంకర్ శర్మ, సుశీల నేత్రాలయ అధినేత డాక్టర్ సుధాకర్‌రావు, సీనియర్ వీడియో జర్నలిస్టు రామస్వామి, సుమలత పాల్గొన్నారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ మనిషి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్లు అతి ముఖ్యమైనవని చెప్పారు. అందుకే సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న నానుడి వెలువడిందన్నారు. ప్రజలు కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినప్పుడల్లా కంటికి సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రోజా వీధిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడమే కాకుండా అవసరమైన వారికి కంటి అద్దాలను ఉచితంగా అందజేయడం అభినందనీయమని తెలిపారు. సుశీల నేత్రాలయ అధినేత, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ సుధాకర్‌రావుతో తనకు 32 యేళ్ల అనుబంధం ఉందని ,ఆయన రాయలసీమలోని పేరొందిన కంటి వైద్య నిపుణులని వివరించారు. లక్ష మందికి పైగా ఆయన కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉంటారని, మరో వెయ్యి ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించారని తెలిపారు. డాక్టర్ సుధాకర్ రావు సహకారంతో మరిన్ని కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. కంటికి సంబంధించిన సమస్యలు ఒక్కసారిగా సీరియస్ అయితే చికిత్స నిర్వహించడం కష్టతరమని ఇలాంటి పరిస్థితి రాకుండా కంటి సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స పొందాలని సూచించారు. కర్నూలు నగరంలో తన వంతుగా పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందజేస్తున్నానని డాక్టర్ శంకర్‌శర్మ తెలిపారు. సుశీల నేత్రాలయ అధినేత డాక్టర్ సుధాకర్‌రావు మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. డాక్టర్ శంకర్ శర్మతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. డాక్టర్ శంకర్ శర్మ పేదలకు వైద్య సేవలు అందించడంతోపాటు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం, దుప్పట్లు పంపిణీ చేయడం, క్రీడాకారులకు సహకారం అందించడం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం చేస్తూ అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. రోజా వీధి లాంటి పేదల నివసించే ప్రాంతంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి వైద్య శిబిరాల వల్ల నిరుపేదలు మెరుగైన వైద్య సేవలు పొందే అవకాశం ఉందన్నారు. కంటి సమస్యలు ఉన్నవారు ప్రాథమిక దశలోనే గుర్తించి నిపుణులైన వైద్యులను సంప్రదించి చికిత్స పొందడం ద్వారా అంధత్వం వంటి సమస్య రాకుండా ఉండవచ్చని చెప్పారు. భవిష్యత్తులో పేద ప్రజల కోసం మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు.


కర్నూలు నగరంలోని రోజా వీధిలో పేదలకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ, డాక్టర్ సుధాకర్ రావు

బుడాన్‌ఖాన్ మసీదు స్థలాన్ని కాపాడండి

డిఎండబ్ల్యుఒకు వినతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : నగరంలో అతి పురాతనమైన బూడాన్‌ఖాన్ మసీద్ స్థలాన్ని కాపాడాలని కోరుతూ మంగళవారం ఉదయం డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్‌కు ఆవాజ్ నగర కమిటీ కార్యదర్శి ఎస్ఎండి .షరీఫ్ బుడాన్ ఖాన్ మసీదు కమిటీ సభ్యులు ఇస్మాయిల్, యాకూబ్‌లు కలిసి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆవాజ్‌నగర కమిటీ కార్యదర్శి ఎస్ఎండి. షరీఫ్, బుడాన్‌ఖాన్ మసీదు కమిటీ సభ్యులు ఇస్మాయిల్, యాకూబ్‌లు మాట్లాడుతూ గత రెండు నెలలుగా దశలవారీగా పోరాటాలు చేస్తున్నామన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు తమ యొక్క అధికార బలాన్ని ఉపయోగించుకొని సబ్‌రిజిస్టర్లపై ఒత్తిడి తెచ్చి అక్రమంగా రిజిస్టర్ చేసుకున్నారని, అక్రమ దారులపై అలాగే తప్పుడు రిజిస్టర్ చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, సస్పెండ్ చేయడం ఒకటే మార్గం కాదని వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటే తప్ప వక్ఫ్ ఆస్తులకు సంబంధించి, రక్షణ ఉండదన్నారు. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి భూ కబ్జాలు, ఆక్రమణలు తప్పుడు రిజిస్ట్రేషన్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.


డిఎండబ్ల్యుఒకు వినతిపత్రం ఇస్తున్న షరీఫ్, తదితరులు



వెయిట్ లిఫ్టింగులో పతకాలు అభినందనీయం

జిల్లా కలెక్టర్ రంజీత్ బాష

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

అనకాపల్లిలో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో కర్నూలు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు అబ్బుత ప్రతిభ కనబరచి పతకాలు సాధించి సీనియర్ విభాగం రన్నర్ అప్ ట్రోఫీ గెలుపొందారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో క్రీడాకారులను జిల్లా కలెక్టర్ రంజీత్ బాష అభినందించారు. కర్నూలు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు పాల్గొన్నారు. కోచ్ యూసుఫ్‌బాషను, కర్నూలు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ కార్యదర్శి షేక్షావలిని జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు అధికారులు అభినందించారు.


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి

విద్యారంగ అభివృద్ధికి పెద్ద పీట

ఎమ్మెల్యే గౌరు చరిత

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఓర్వకల్ మండలం నన్నూరులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని గ్రామానికి తల్లిదండ్రులకు పాఠశాలకుకీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం ఆమె మొక్కల నాటారు.ఎంఇఒ జి.ఓంకార్ యాదవ్, టిడిపి మండల సీనియర్ నాయకులు విశ్వేశ్వరరెడ్డి, నన్నూరు విజయుడు, ఖాజమియా, శంశుద్దీన్, వడ్లబాషా, సర్కార్, మోహన్, స్కూల్ చైర్మన్ పాపారాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాడు - నేడు పనుల్లో

నాణ్యతకు తిలోదకాలు

- కొరవడిన అధికారుల పర్యవేక్షణ - ప్రజాధనం దుర్వినియోగం
- మధ్యలో ఆగిన అదనపు తరగతి గదుల నిర్మాణాలు

ప్రజాశక్తి - దేవనకొండ


నాసిరకంగా చేపట్టిన నిర్మాణం

గత ప్రభుత్వ హయాంలో మంజూరయిన నాడు - నేడు పనుల్లో అధికారులు నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ప్రజాధనం దుర్వినియోగం అయింది. అదనపు తరగతి గదుల నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయి.

దేవనకొండలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు 262 మంది విద్యార్థినులు చదువుతున్నారు. విద్యార్థినుల సౌకర్యార్థం గత ప్రభుత్వంలో నాడు - నేడు పనుల కింద రెండేళ్ల క్రితం 8 అదనపు తరగతి గదుల నిర్మాణాలకు రూ.92 లక్షల నిధులను మంజూరు చేశారు. గదుల నిర్మాణాలకు మెటీరియల్, సిమెంటు, స్టీలు, కంకర రూపంలో రూ.15 లక్షల దాకా అందజేశారు. మరో రూ.30 లక్షలు మంజూరు చేశారు. నిర్మాణ పనులు లెంటల్ లెవెల్ వరకు జరిగినా ఈ అదనపు తరగతి గదుల నిర్మాణాల్లో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఆ నిర్మాణాలను చేపట్టిన కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేయడంతో నిర్మాణ దశలోనే బేస్ మట్టం, గోడలు చీలిపోయాయి. పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. నిర్మాణ పనులను ఎలా జరుగుతున్నాయని పరిశీలించి ఉంటే పనులు అధ్వానంగా జరిగేవి కాదని స్థానికులు విమర్శిస్తున్నారు. నాణ్యత లోపంతో చేపట్టిన పనులను ఉన్నతాధికారులు పరిశీలించి ఆ నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌పై తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

బీసీ కాలనీ రోడ్లు బురదమయం

- సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరిలోని పత్తికొండ రోడ్డు పక్కన ఉన్న బీసీ కాలనీలో గత 20 ఏళ్ల నుంచి సిసి రోడ్లు లేక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు తెలిపారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో పత్తికొండ రోడ్డు పక్కన ఉన్న బీసీ కాలనీలోని మహిళలతో కలిసి రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్నపాటి వర్షానికే గుంతలు పడ్డ మట్టి రోడ్లలో నీరు, మురుగునీరు చేరి దుర్వాసన వెదజల్లడంతో నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని తెలిపారు. చిన్నపిల్లలు, మహిళలు కిందపడి కాలు విరిగిపోయిన దాఖలాలు ఉన్నాయని చెప్పారు. తాగునీటి సౌకర్యం లేక కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నప్పటికీ తాగునీరు సక్రమంగా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన కొద్దిపాటి నీరు కూడా ఎర్రగా బురద నీరు వస్తున్నాయని తెలిపారు. పంచాయతీ అధికారులు స్పందించి సిసి రోడ్డు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాలనీ వాసులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఐద్వా నాయకులు కోటేశ్వరి, లక్ష్మి, నరసమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే

ప్రజాశక్తి-ఆదోనిరూరల్


నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

మండలంలోని గణేకల్లు గ్రామం 3వ వార్డులో చినుకు పడితే చిత్తడే అని, గ్రామంలో 1982లో ఇంటి స్థలాలు ఇచ్చినా సిసి రోడ్లు వేయలేదని గ్రామస్తులు వీరారెడ్డి, రామాంజనేయులు, చిరంజీవి తెలిపారు. మంగళవారం వర్షంలో రోడ్డుపై నాట్లు వేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కొద్ది చిన్నపాటి వర్షం వచ్చినా మట్టి రోడ్డుపై వర్షపు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. డ్రెయినేజీ కాలువ లేక, సిసి రోడ్లు లేక, కొన్నిచోట్ల వీధిలైట్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. మురుగు నీరు నిలిచిన చోట బ్లీచింగ్ పౌడర్ కూడా వేయడం లేదని, సిసి రోడ్లు, డ్రెయినేజీలు వేయాలని గతంలో సిపిఎంగా సంతకాలు సేకరణ చేపట్టారని తెలిపారు. గ్రామ సభలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదని విమర్శించారు. కొత్త కాలనీలోనూ ఇదే పరిస్థితి ఉందని, ఈ రెండు ప్రాంతాల్లో ఇంట్లో నుంచి బయటికి రాలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి డ్రెయినేజీ కాలువలు, సిసి రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీ వాసులు బంగారయ్య, వెంకటేశులు, పెద్ద వీరేష్, బంగారు బాబు పాల్గొన్నారు.

మురుగుమయం.. ఏరూరు...

- ప్రధాన రహదారి వెంట మురుగునీరు
- ఇలా ఉంటే అంటువ్యాధులు రావా..?
- ఏరూరు గ్రామస్తుల ఆవేదన

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని ఏరూరు గ్రామం మురుగునీటి మయమైంది. రహదారుల్లో మురుగునీరు నిల్వ ఉంటూ దుర్వాసన వెదజల్లుతోంది. ఈ వాసనను భరించలేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇలా ఉంటే అంటువ్యాధులు రావా అంటూ నిలదీస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని నిధులు వెచ్చిస్తున్నా గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం మార్పు కనిపించడం లేదు. ఏ రహదారి చూసినా కంపు కొడుతోందని, ఒకసారి అధికారులు గ్రామానికి వచ్చి చూస్తే అర్థమవుతుంని ఏరూరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రహదారుల్లో మహిళలు ఎక్కువ శాతం ఇంట్లో నుంచి వృథా నీటిని బయటకు తెచ్చి చల్లుతుంటారు. వారికి అధికారులు ఎన్నిసార్లు చెప్పినా ఆ అలవాటును మానలేకపోతున్నారు. అధికారులు వారికి ఎన్ని సార్లు నోటీసులు ఇచ్చినా పెడచెవిన పెడుతున్నారు. ఇంటి పరిసరాలు బాగుంటే ప్రజల ఆరోగ్యాలు బాగుంటాయని తెలుసుకోలేకపోతున్నారు. ఏరూరు గ్రామంలోకి ప్రవేశించినప్పటి నుంచి చివరి వరకు నిల్వ ఉన్న మురుగునీటిలోనే నడవాల్సిన పరిస్థితి ఉంది. శుద్ధ జల కేంద్రంలో వేస్ట్ నీళ్లు కూడా రహదారి వెంటే వదులుతున్నారు. దీనికి ప్రత్యామ్నయం ఇంకుడు గుంత మాదిరి చేసుకుంటే మంచిదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అధికారులు కూడా ఇంకుడు గుంతలు పెట్టుకోమని ఎన్నిసార్లు చెప్పినా ప్రజలు పెడచెవిన పెడుతున్నారు. అలాగే రజకులు నివాసం ఉన్న దగ్గర కాలనీలో బయటికి రావాలంటేనే భయమేస్తోందని, తప్పనిసరిగా మురుగునీటిలో అడుగు పెట్టాల్సిందేనని, ఈ దుర్వాసన భరించలేకపోతున్నామని మహిళలు ఆవేదన చెందుతున్నారు. వృద్ధులు, మహిళలు మురుగునీటిలో పడిన సందర్భాలు ఉన్నాయి. ఒక దశలో ఒక టీచరు ద్విచక్ర వాహనం అదుపు తప్పి మురుగునీటిలో పడ్డారని ఆ కాలనీవాసులే తెలుపుతున్నారు. నిల్వ ఉన్న మురుగునీటి వల్ల దోమలు వ్యాప్తి చెంది అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని, రక్షిత మంచినీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాపోతున్నారు. అనేక గ్రామాల్లో సిసి రోడ్లు వేశారు కాని, మురుగునీరు, వర్షపు నీరు పోయేందుకు కాలువ లేవు. ఎక్కడ నీరు అక్కడే నిలిచి పూర్తిగా ఇబ్బందిగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఏరూరు గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ కాలువలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


ప్రధాన రహదారిలో నిల్వ ఉన్న మురుగునీరు


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న గుడిసె ఆది కృష్ణమ్మ

నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించే దిశగా మంత్రి నారా లోకేష్ ప్రణాళికలు రూపొందిస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు. మంగళవారం పట్టణంలోని విక్టోరియా పేటలో 18వ వార్డు మున్సిపల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మనోహరయ్య శెట్టి, 34వ వార్డు ఇన్‌ఛార్జీ కెపి.శ్రీనివాస్, నరసింహ, చిరంజీవి, మధు ఉన్నారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి

- డిఐజి కోయ ప్రవీణ్

ప్రజాశక్తి - దేవనకొండ

కర్నూలు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ తెలిపారు. మంగళవారం దేవనకొండ అప్ గ్రేడ్ పోలీసు స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలను స్థానిక సిఐ విజయభాస్కర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వివిధ ప్రాంతాల్లోని పరిస్థితుల అవగాహనలో భాగంగా పోలీసు స్టేషన్లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో సిబ్బంది కొరత ఉందని, అదనపు సిబ్బందిని నియమించాలని ఆయనను కోరారు. పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, సిఐ విజయ భాస్కర్, ఎఎస్ఐ హుస్సేన్ పాల్గొన్నారు. **ఆలూరు** మండలంలోని కర్ణాటక సరిహద్దులో ఉన్న క్షేత్రగుడి చెక్ పోస్టును డీఎస్పీ వెంకట్రామయ్యతో కలిసి డిఐజి కోయ ప్రవీణ్ పరిశీలించారు. అనంతరం ఆలూరు పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి, కేసులపై అడిగి తెలుసుకున్నారు. అక్రమ మద్యం, మాదక ద్రవ్యాలు, మట్కాపై ప్రత్యేక నిఘా ఉంచాలని సిఐ శ్రీనివాస్ నాయక్, ఎస్ఐలు సి.వెంకట నరసింహులు, చంద్రశేఖర్‌కు సూచించారు.


దేవనకొండ పోలీసు స్టేషన్‌ను సందర్శిస్తున్న డిఐజి కోయ ప్రవీణ్


రికార్డులు తనిఖీ చేస్తున్న పీడీ అమర్‌నాథ్ రెడ్డి

'ఉపాధి' పనుల అక్రమాలపై విచారణ

ప్రజాశక్తి - ఆస్పరి

ఉపాధి హామీ పనుల అక్రమాలపై విచారణ చేపట్టినట్లు పీడీ అమర్‌నాథ్ రెడ్డి, అడిషనల్ పీడీ మాధవీలత తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఎపిఒ కల్యాణ్ చక్రవర్తి అధ్యక్షతన ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ చేపట్టామని తెలిపారు. మండలంలోని 21 పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులకు సంబంధించి మండలానికి రూ.12,86,98,895 పనులు జరగాయన్నారు. 17వ ఆర్థిక సామాజిక తనిఖీల్లో మస్టర్‌లో సంతకాలు, పండ్ల మొక్కలు నాటడంలో జరిగిన అక్రమాల్లో రూ.58,779 రికవరీ, రూ.40 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. డివిఒ భాస్కర్, చంద్రశేఖర్, ఏపీడీ పద్మావతి, ఎంపిపి ఉమాదేవి, జడ్‌పిటిసి దొరబాబు, ఎంపిడిఒ రాణెమ్మ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

కర్నూలు సిటీ, యెల్కూరు బంగ్లాస్, ప్లాట్ నెం. 76/97-Y-B-11-A, నివాసి అయిన నేను ఎస్. నాజియ ఇస్రత్ భర్త షేక్ జిలాని బాష, పత్రిక మూలంగా తెలియజేయునది. నాకు సంబంధించిన చెట్లమల్లాపురం గ్రామంలోని 4.5 ఎకరాల మామిడితోట ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఇల్లు మారుతున్న సమయంలో కొత్తబస్టాండ్ సమీపంలో పడిపోయినవి. డాక్యుమెంట్ నెం. 2384/2015. ఎవరికైనా దొరికినచో ఈ సెల్ నంబర్ 9866415172 కు తెలుపగలరని మనవి. తెలియజేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

IN THE COURT OF THE HONBLE SENIOR CIVIL JUDGE, ADONI
I.P No. 22/2024

Between:
Smt. Preethi. ...Petitioner
AND
Nagaveni and 23 Others. ...Respondents

PUBLIC NOTICE

Whereas the above named petitioner has filed above insolvency application. The case is posted on 25/10/2024. The Hon'ble Court was pleased to direct the petitioner to cause general notice to public calling for objections if any. Therefore the general public is hereby called upon to appear before this Hon'ble Court on 25/10/2024 at 10:30 AM either in person or through your Advocate and file your objections if any.

L.K. Jeevan Singh,
B.E.,LL.B
Advocate for Plaintiff

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టులో
AS No. 11/2011

బి. విజయభవాని ... అప్పిలెంటు(ప్రతివాది)
-Vs-
కె. పుల్లయ్య S/o. కె. విరాస్వామి, రిటైర్డ్ ఎంప్లాయ్, ఇ.నెం. B/B-275 బి.క్యాంప్, కర్నూలు.
.... రెస్పాండెంటు (వాది)

పై నెంబర్ అప్పీలెంటు (ప్రతివాది) కర్నూలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు O.S. No. 452/2019 తేది 29-11-2011వ తేది తీర్పుపైన అప్పీలు దాఖలు చేసినాడు. ఇందులో రెస్పాండెంటు (వాది) అయిన నీకు ఆక్షేపణ ఉన్న **27-09-2024** తేది పగలు 10-30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపు కొనవలయును. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
ఎస్. చంద్రశేఖర్
బి. నాగలక్ష్మిదేవి
అప్పీలెంటు (ప్రతివాది) ఫరం
అడ్వకేటు, కర్నూలు.

In the Court of the VIth Addl Dist Judge
KURNOOL
I.A. 120/2023 in O.S. 47/2016
P. Dhanunjaya .... Petitioners/Plaintiff
-Vs-
V. Subba Rao and others
... Respondent/Defendant

Notice to Proposed Party No.17

Nasira Begum,
D/o. Khasim Miah, H.No. 46-68-3A,
Bhudawar Peta, KURNOOL.

పై నెంబరు దావా నందు 5వ ప్రతివాది అయిన శ్రీమతి ఆశబి చనిపోయినందున ఆమె యొక్క వారసులుగా చేర్చమని I.A. 120/2023 అర్జీదారు అర్జీని దాఖలు చేసియున్నారు. సదరు పై అర్జీనందు Proposed Party No.17 అయిన మీకు కోర్టు ద్వార నోటీసులు పంపిన తీసుకోవడం లేదు, మీరు కోర్టులో హాజరు అగుటకు కోర్టు వారు 24-09-2024న ఉదయం 10-30 ని॥లకు హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను లేని యెడల కోర్టు వారు మీ పరోక్షముగా తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
వాయిదా 24-09-2024 ఉదయం 10-30 గం॥లకు
Shri Pokala Sreenivasulu
Petitioner Advocate,
Kurnool.

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
I.P. No. 49/2023

బి. అయ్యన్న ... అర్జీదారు
-Vs-
నిమ్మగడ్డ చంద్రమోహన్ వగైరా ... రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

కర్నూలు జిల్లా, కర్నూలు మండలం, దిన్నెదేవరపాడు గ్రామము మరియు కృష్ణానగర్ ప్రజలకు తెలియజేయడం ఏమనగా పై నెంబర్ I.P.లో అర్జీదారు అయిన బి. అయ్యన్న తండ్రి బోయ ఆదిశేషన్న కూలి ఇంటి నెం. 1/60, దిన్నెదేవరపాడు గ్రామము, కర్నూలు మండలం, కర్నూలు జిల్లా అనునతడు తనను దివాలా దారుగా తీర్మానించమని కోరుతూ I.P. దాఖలు చేసినాడు. ఇందుపైన ఎవరికైన ఆక్షేపణ ఉన్న 27-09-2024 తేదీన పగలు 10-30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలయును, లేని యెడల పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
ఎస్. చంద్రశేఖర్
బి. నాగలక్ష్మిదేవి
అర్జీదారుల ఫరం అడ్వకేటు
కర్నూలు.

సోదరభావంతో వినాయక నిమజ్జన ఉత్సవాలు

- డిఐజి ప్రవీణ్, ఎమ్మెల్యే పార్థసారథి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో ఈనెల 11న జరిగే వినాయక నిమజ్జన ఉత్సవాలను సోదర భావంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, ఎమ్మెల్యే పార్థసారథి కోరారు. మంగళవారం ఆదోని మున్సిపల్ కౌన్సిల్ హాలులో డిప్యూటీ తహశీల్దార్ రుద్ర గౌడ్ అధ్యక్షతన హిందూ, ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, ఎమ్మెల్యే పార్థసారథి, డీఎస్పీ సోమన్న, మున్సిపల్ ఛైర్మన్ శాంత హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పట్టణం నుంచి వినాయక విగ్రహాలు తరలుతున్న సమయంలో విద్యుత్ కోత విధించరాదని శ్రీనివాసరెడ్డి కోరారు. కొత్త ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి సిరుగుప్ప రోడ్డు క్రాస్ వరకు గుంతలమయంగా మారిందని, మరమ్మతులు చేపట్టాలని దేవిశెట్టి ప్రకాష్ తెలిపారు. వినాయక ఘాటు వద్ద ఎలాంటి ప్రమాదాలూ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జనం రోజు మద్యం షాపులను బంద్ చేయించాలని వ్యాపారవేత్త ప్రతాప్ ఎక్సైజ్ అధికారులను కోరారు. పట్టణంలో శ్రీనివాస భవన్, తిమ్మారెడ్డి బస్టాండ్, సిరుగుప్ప క్రాస్, వినాయక ఘాటు వద్ద హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సత్యవతి తెలిపారు. వినాయక విగ్రహాల ముందు నృత్యాలు చేసి అలసిపోయి డిహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశముందని, ఒఆర్ఎస్, గ్లూకోస్ పౌడర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చూడాలని ఎమ్మెల్యే పార్థసారథి సూచించారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగవని, పోలీసు బందోబస్తు ఉంటుందని డిఐజి కోయ ప్రవీణ్ వివరించారు. ఏదైనా సమస్య తలెత్తితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ సోమన్న కోరారు. శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా సహకరిస్తామని ఇరువురు పెద్దలు తెలిపారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, డిఎల్‌డిఒ నాగేశ్వర్, ఎంపిడిఒ గీతావాణి, ట్రాన్స్‌కో అసిస్టెంట్ డిప్యూటీ ఇంజినీర్ పురుషోత్తం, పెద్దలు శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, విట్టా రమేష్, చంద్రకాంత్ రెడ్డి, ఉమ్మి సలీం, సౌదీ రావుఫ్, ఇస్మాయిల్, వెంకటరామిరెడ్డి, సిఐలు ఉన్నారు.


మాట్లాడుతున్న డిఐజి ప్రవీణ్, ఎమ్మెల్యే పార్థసారథి


హాజరయిన నాయకులు, మత పెద్దలు



ఎస్ఐని కలసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ పరమేష్ నాయక్‌ను జనసేన మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌ఛార్జీ, ఐక్య వాల్మీకి పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బి.లక్ష్మన్న మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐని శాలువా, పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. విధులను బాధ్యతతో నిర్వర్తించి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. జనసేన నియోజకవర్గ నాయకులు బి.రవిచంద్ర ఉన్నారు.

పందుల దొంగతనాలను అరికట్టండి

- ఎరుకల హక్కుల పోరాట సమితి

ఫోటో : వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

నియోజకవర్గంలో జరుగుతున్న పందుల దొంగతనాలను అరికట్టాలని ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎరుకల కృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు బజారప్ప కోరారు. మంగళవారం సిఐ రామాంజులు, ఎస్ఐ పరమేష్ నాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలు వేసి సన్మానించి, వినతిపత్రం అందజేశారు. ఎరుకల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కార్యదర్శి ఎరుకల వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎరుకల రామాంజినేయులు, కోశాధికారి ఎరుకల సురేష్, భీమేష్, రామలింగ, దేవేంద్ర, ఈరప్ప, అంజినయ్య పాల్గొన్నారు.

నేడు బిల్లేకల్ కూరగాయల మార్కెట్ వేలం

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని బిల్లేకల్ గ్రామంలోని దినసరి కూరగాయల మార్కెట్‌కు బుధవారం వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి లక్ష్మన్న తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. మార్కెట్ వేలంలో పాల్గొనేవారు రూ.లక్ష డిపాజిట్, రూ.2 లక్షల సాల్వేషన్ సర్టిఫికెట్ తీసుకొని పాల్గొనాలన్నారు. పంచాయతీకి ఎలాంటి బకాయి ఉండకూడదన్నారు.

ఆశాల సమస్యలు పరిష్కరించాలి


- సిఐటియు తాలూకా కార్యదర్శి రాముడు

ప్రజాశక్తి - నందవరం

ఆశాల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు తాలూకా కార్యదర్శి బి.రాముడు కోరారు. మంగళవారం నందవరం మండలం హాలహర్వి గ్రామ ప్రభుత్వ వైద్యశాలలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశావర్కర్లు నిరసన చేపట్టారు. వైద్యాధికారిణి విజయభారతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కోల్‌కత్తా వైద్యురాలిని హత్య చేసిన నిందితులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళ భద్రతకు ప్రత్యేక చట్టాన్ని అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఆశావర్కర్ల రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని, జిఒ వచ్చే వరకు రిటైర్మెంట్ ఆపాలని కోరారు. ఆశావర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఆశావర్కర్లకు గ్రాట్యుటీ, పింఛను, మెటర్నిటీ సెలవులు, ప్రమాద బీమా తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశాలు పప్పు పరిమళ, లలిత, శ్రీదేవి పాల్గొన్నారు. అలాగే నందవరం ప్రభుత్వాస్పత్రిలో నిరసన చేపట్టారు. మెడికల్ ఆఫీసర్ రేవతికి వినతిపత్రం అందించారు. సిఐటియు మండల అధ్యక్షులు శారద, నాగవేణి, చిట్టి, ఫాతిమా, మంజుల, అరుణ జ్యోతి, గిరిజ, రామలక్ష్మి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** మండలంలోని దైవందిన్నె గ్రామానికి చెందిన ప్రభుత్వాస్పత్రి వైద్యులు మహేశ్వర ప్రసాద్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎపి ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బి.శివలక్ష్మి, తాలూకా నాయకులు రంగ లక్ష్మి, విశాలాక్షి, లింగమ్మ మాట్లాడారు. అన్వేశ్వరి, నరసమ్మ పాల్గొన్నారు. **కోసిగి** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేపట్టారు. ప్రాథమిక వైద్యాధికారి మనోజ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి రాముడు, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటమ్మ, సుజాత, సిఐటియు మండల నాయకులు వీరేష్ మాట్లాడారు. సంధ్య, ఝాన్సీ, విజయ్, బసవ లింగమ్మ, రాధమ్మ, లక్ష్మి పాల్గొన్నారు. **హొళగుంద** ప్రాథమిక వైద్యాధికారి న్యూటన్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, వెంకటేష్, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు సలోమి పాల్గొన్నారు. **ఆలూరు** మండలంలోని కమ్మరచేడు, మొలగవల్లి పిహెచ్‌సిలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆశావర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు లక్ష్మి, కార్యదర్శి సరస్వతి, సిఐటియు నాయకులు కృష్ణ, ఆశాలు మేరీ, అరుణ, శిరీష పాల్గొన్నారు.



నందవరంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు


వడ్డే లక్ష్మమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి

వైసిపి కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని నేమకల్లు గ్రామంలో వైసిపి కార్యకర్త నాగరాజు తల్లి వడ్డే లక్ష్మమ్మ (95) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విరుపాక్షి గ్రామానికి చేరుకొని ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విరుపాక్షి నాగరాజు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. సొసైటీ మాజీ ఛైర్మన్ ఉనేబాద్ మల్లికార్జున, సర్పంచి ప్రేమ్ కుమార్, ఎంపిటిసి బుడ్డిని సుంకన్న, కో కన్వీనర్ సత్య రెడ్డి, మోహన్ ఉన్నారు. అలాగే టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలీ, టిడిపి సీనియర్ నాయకులు పాముల సన్నప్ప నివాళులర్పించారు.

లాక్రోసి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు లాక్రోసి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ శాంతి, పిఇటి సునంద తెలిపారు. మంగళవారం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈనెల 1న కర్నూలు జిల్లా డి.బెళగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి లాక్రోసి క్రీడా పోటీల్లో అక్షయ, ప్రసన్న లత, కమల, దీపిక, వెంకటేశ్వరి, అంజలి ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఉపాధ్యాయులు మంజుల, నాగరత్నమ్మ, శకుంతల, సువర్చల, దేవి పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

- జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి



మాట్లాడుతున్న జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి

ప్రజాశక్తి - ఆలూరు

జాబ్‌మేళాలో వచ్చిన అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి.రమాదేవి, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ వీరేష్ కోరారు. మంగళవారం ఆలూరు జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో ఫ్యూజన్ మైక్రో ఫైనాన్స్, పేటీఎం, అమర రాజా గ్రూప్స్, కెఎల్ గ్రూప్స్, నవ భారత ఫర్టిలైజర్స్ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 290 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 84 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ప్లేస్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ సాయి తేజ, నాన్ టెక్నికల్ ఆఫీసర్ వి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత చదువులు

- జనసేన ఐటి కో ఆర్డినేటర్ రంజిత్ కుమార్

ప్రజాశక్తి - ఆలూరు

విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జనసేన ఐటి కోఆర్డినేటర్ బి.రంజిత్ కుమార్, ప్రధానోపాధ్యాయులు రాజమ్మ ఆకాంక్షించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మండలంలోని కురుకుంద ప్రాథమిక పాఠశాలలో దాదాపు 200 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. జనసేన మండల అధ్యక్షులు ఛత్రపతి, శ్రీనివాసులు, వీరేష్, రాముడు, ఈరన్న, పరమేష్, మల్లికార్జున, శేఖర్, మున్నా, మునీర్, జగదీష్, ఉపాధ్యాయులు గౌతమి, మౌనిక, దానమ్మ, గీత, రఘు రెడ్డి, తేజ పాల్గొన్నారు.

గురువు స్థానం పవిత్రమైనది

- ఇన్నర్ వీల్ క్లబ్ ఆదోని అధ్యక్షులు మాలతి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

అన్ని వృత్తుల్లో పవిత్రమైన, గౌరవప్రదమైన స్థానం గురువుదని ఇన్నర్ వీల్ క్లబ్ ఆదోని అధ్యక్షులు టిజి.మాలతి తెలిపారు. మంగళవారం మండలంలోని మండగిరి మండల ప్రాథమికోన్నత (టిసి) పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. ముందస్తు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్.మల్లికార్జున, ఉపాధ్యాయులు సాలమ్మ, జయమ్మ, శ్రీధర్, ఉమా మహేశ్వరి, అబ్దుల్ వాహిద్, సుధారాణిని ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు సన్మానించారు. అనంతరం నేషనల్ ఇన్సులేషన్ ఆదోని బ్రాంచి మేనేజర్ టిజి.మాలతి మాట్లాడారు. విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. అనంతరం 6, 7, 8వ తరగతి విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు అందజేశారు. ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి అభిరూప, కోశాధికారి రుచి, సభ్యులు విట్టా శ్రావణి, కొంకా సత్య, తులసి, రంజిత, దివ్య, సౌమ్య, సాన్యా పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సభ్యులు

ఘనంగా శ్రీనివాసులు రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మంత్రాలయం


కేక్ కట్ చేస్తున్న శ్రీనివాసులురెడ్డి

టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసులు రెడ్డి పుట్టినరోజు వేడుకలను టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక శాంతి నివాసలో పన్నగ వెంకటేష్ స్వామి శాలువా, పూల మాల వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలతో ఒకరికొకరు తినిపించుకున్నారు. నాయకులు అనంత శయన దేశాయ్, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయరామిరెడ్డి, నాయకులు అమర్‌నాథరెడ్డి, వట్టెప్ప గారి చిన్న సుంకప్ప, వట్టెప్ప గారి నరసింహ, హండే అనుమంతు, చిన్న భీమ, తిక్కస్వామి గౌడ్, సిద్ధు పాల్గొన్నారు.